వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 124
శనివారం | 11 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



వివరాలు 7లో..

## భూపాలపల్లిలో.. కారు జోరు

- గులాబీ జెండా ఎగురడం ఖాయం
- భారీ మెజార్టీయే లక్ష్యం
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- ప్రచారంలో దూకుడు పెంచిన గండ్ర దంపతులు





- ప్రజల్లో అసంతృప్తి పెరిగేలా ప్రణాళిక
- తూర్పు సమస్యలపై స్పందించని గ్రేటర్ పాలకవర్గం
- పశ్చిమ సమస్యలకు క్షణాల్లో పరిష్కారం
- దగ్గరుండి చక్కదిద్దుతున్న మేయర్ సుధారాణి

# నరేందర్‌ను ఓడించేందుకు.. బల్దియా కుట్ర



వరంగల్ తూర్పు సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించేందుకు బల్దియాలో కుట్ర జరుగుతోందా అంటే అవుననే సమాధానం వస్తోంది. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను దగ్గరుండి క్షణాల్లో చక్కదిద్దుతున్న మేయర్ గుండు సుధారాణి తూర్పు సమస్యలను గాలికొదిలి పార్టీపై ప్రజల్లో అసంతృప్తి పెరిగేలా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే సమస్యల పరిష్కారంలో ఫెయిల్ అయ్యారన్న సంకేతాన్ని ప్రజల్లోకి వ్యాప్తి చేసేలా పక్కా ప్రణాళికను గ్రేటర్ పాలక వర్గం అమలుచేస్తున్నట్లు సమాచారం. దీనిని ప్రజల్లోకి వ్యాపింపజేయడం ద్వారా తూర్పు బీఆర్ ఎస్ అభ్యర్థి ఓటమికి కారణమయ్యే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఎంకి పెళ్లి సుబ్బి గాడి చావుకొచ్చినట్లుగా మేయర్, ఎమ్మెల్యేల మధ్య ఉన్న వైరం తూర్పు ప్రజలను మాత్రం సమస్యల్లోకి నెట్టివేస్తోంది. ముఖ్యంగా తాగునీటి సమస్య, దోమలతో అండర్ రైల్వే గేటు ప్రజలు ఆగమాగమవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్న ప్రచారం సాగుతోంది. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..





2లో

## భారీ మెజారిటీతో గెలుస్తా..

- ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- అందరూ సమన్వయంతో ముందుకెళ్లాలి
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మొద్దు

- గత పాలకులు ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదు
- వరంగల్ ప్రజలు చైతన్య వంతులు
- తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు

8లో..





8లో

## ప్రభుత్వ వ్యతిరేకతతో కాంగ్రెస్ గెలుస్తోంది

- కాంగ్రెస్ నాయకులు కొండా సురేఖ-మురళీధర్ రావు
- కాంగ్రెస్‌లో చేరిన తాజా, మాజీ కార్పొరేటర్లు

# నరేందర్‌ను ఓడించేందుకు..
# బల్దియా కుట్ర



- ప్రజల్లో అసంతృప్తి పెరిగేలా ప్రణాళిక
- తూర్పు సమస్యలపై స్పందించని గ్రేటర్ పాలకవర్గం
- తాగునీరు లేక తండ్లాడుతున్న జనం
- పశ్చిమ సమస్యలకు క్షణాల్లో పరిష్కారం
- దగ్గరుండి చక్కదిద్దుతున్న మేయర్ సుధారాణి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ తూర్పు బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ల మధ్య వైరం చిలికి చిలికి గాలివానగా మారుతోంది. ఇద్దరి మధ్య పచ్చి గడ్డి వేసినా భగ్గుమనే పరిస్థితి నెలకొంది. అయితే తూర్పు టికెట్ కోసం మేయర్ గట్టిగానే ప్రయత్నం చేశారు. ఎవరికి వారు అధిష్టానం వద్ద పైరవీలు చేసుకున్నారు. చివరకు బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ సిట్టింగులకే 'బి' ఫారం ఇవ్వడంతో మేయర్ సైలెంట్ అయిపోయారు. అయితే వీరిద్దరి మధ్య వైరం మాత్రం ముదిరి పాకాన పడింది.

## తూర్పులో సమస్యల తిష్ఠ..

గ్రేటర్ వరంగల్ పరిధిలోని తూర్పు నియోజకవర్గంలో సమస్యలు తిష్ఠ వేశాయి. వీటిని పరిష్కరించాల్సిన బల్దియా చేతులెత్తేసింది. ఒకవైపు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించామని, ప్రతి రోజు నీటిని సరఫరా చేయడంతో ఎక్కడకూడా నీటికోసం బిందులతో రోడ్డెక్కిన సంఘటనలు లేవంటూ పాలకులు ప్రచారాన్ని ఊదర గొడుతుండగా తూర్పులో మాత్రం ఇందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. గత పదిహేను రోజుల్లో కేవలం రెండే రెండు సార్లు తాగునీటి సరఫరా చేయడంపై అండర్ రైల్వేగేటు ప్రజలు మండిపడుతున్నారు. అధికార పార్టీ నేతల ప్రచారానికి, నీటి సరఫరాకు ఎక్కడా పొంతన కుదరడం లేదంటున్నారు. దోమలతో ఈ ప్రాంత ప్రజలు పడరాని పాట్లు పడుతున్నా బల్దియా ప్రేక్షక పాత్ర వహిస్తోందన్న విమర్శలున్నాయి. తూర్పులో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయడాన్ని పూర్తిగా మరిచారన్న ఆరోపణలున్నాయి. అధ్వాహ్నపు రహదారులు, మురుగుతో నిండుకుంటున్న కాలువలు పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. ఇవే కాకుండా ఈ ప్రాంతాన్ని పలు సమస్యలు పట్టి పీడిస్తున్నాయన్న ప్రచారం సాగుతోంది. కుట్రలో భాగంగానే వీటిని పరిష్కరించడం లేదన్న ఫిర్యాదులున్నాయి.



## పశ్చిమపై వల్లమాలిన ప్రేమ..

గ్రేటర్ వరంగల్ పరిధిలోని పశ్చిమ నియోజకవర్గంలోని సమస్యలకు క్షణాల్లో పరిష్కారం లభిస్తుందన్న ప్రచారం సాగుతోంది. అయితే మేయర్ గుండు సుధారాణి దగ్గరుండి వాటిని చక్కబెడుతున్నట్లు సమాచారం. కాని తూర్పు సమస్యలను మాత్రం పెద్దగా పట్టించుకోవడంలేదని తద్వారా ఈ ప్రాంతం మురికి కూపంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తో ఉన్న వైరంతోనే ఈ ప్రాంతాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. భౌగోళికంగా మేయర్ గుండు సుధారాణికి చెందిన 22వ డివిజన్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్నప్పటికీ ఆమె నివాసముండే ఇళ్లు మాత్రం తూర్పు నియోజకవర్గం పరిధిలోకే వస్తుంది. అయినప్పటికీ ఆమె పశ్చిమ నియోజకవర్గంపైనే ప్రేమ ఒలకపోయడాన్ని తూర్పు ప్రజలు తప్పుబడుతున్నారు.

## పార్టీని అప్రతిష్ఠపాలు చేసేలా..

తూర్పు నియోజక పరిధిలోని సమస్యలను గాలికి వదిలేయడం ద్వారా ఈ ప్రాంతంలో బీఆర్ ఎస్ పార్టీపై ప్రజల్లో అసంతృప్తి మొదలవుతుందన్న లక్ష్యంతోనే బల్దియా పాలకవర్గం వ్యవహరిస్తుందన్న పుకార్లు వినిపిస్తున్నాయి. హనుమకొండ మాత్రం అద్దంలా కనిపించి తూర్పు నియోజకవర్గం మాత్రం మురికి కూపంగా కనిపించడానికి అదే కారణమంటున్నారు. పార్టీ అప్రతిష్ఠపాలు కావడం ద్వారా స్థానికంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి బలహీన పడి పరాజయం పాలవుతాడన్న కుట్రలో భాగంగానే తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది.

## తూర్పువైపు చూడని మేయర్..

వరంగల్ తూర్పు నియోజకవర్గం గ్రేటర్ పరిధిలోనే ఉన్నప్పటికీ మేయర్ గుండు సుధారాణి ఏనాడు తూర్పులో పర్యటించింది లేదు..ఈ ప్రాంత అభివృద్ధిపై చర్యలు చేపట్టింది లేదన్న ప్రచారం సాగుతోంది. ఆమె కేవలం పశ్చిమ నియోజకవర్గ మేయర్ గానే వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. తెల్లారింది మొదలు అక్కడే తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికే పెద్ద పీట వేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. లేకుంటే హైదరాబాద్ కు పోయి కేసీఆర్, కేటీఆర్ లను కలువడం తప్ప ఆమె ఇక్కడి ప్రజల గురించి ఆలోచించిందే లేదంటున్నారు. తూర్పు నియోజకవర్గం కూడా బల్దియా పరిధిలోనే ఉందన్న విషయాన్నే ఆమె పూర్తిగా విస్మరించారన్న విమర్శలున్నాయి.

# భారీ మెజారిటీతో గెలుస్తా..
## ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి మర్రి యాదవ రెడ్డి సభాధ్యక్షతన బీఆర్ఎస్ నాయకులు, రాకేష్ రెడ్డి అనుచరులు సుమారు 600మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరినీ వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిల సమక్షంలో అందరినీ సమన్వయం చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని, ఆనాడు 2001లో తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ప్రారంభించినటువంటి పార్టీ, రాష్ట్రం సాధించిన తర్వాత బంగారు తెలంగాణ ధ్యేయంగా మునుముందుకు సాగుతుందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇటీవల బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరన రాకేష్ రెడ్డి తన అనుచరులు సుమారు 600మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ అందరినీ సమన్వయం చేసి,అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఇప్పుడు చేరిన నాయకులకు సైతం సామన్యాయం చేయాలని, వారందరినీ కలుపుకుపోవాలని అన్నారు. రాకేష్ రెడ్డితో పాటు అనేక దైవిక కార్యక్రమాల్లో తాను కూడా పాల్గొనడం జరిగిందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో గల కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల్లాగా అందరూ కలిసిమెలిసి ఉండి, ఐక్యతతో పనిచేసి భారీ మెజారిటీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ 20రోజులు ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేయాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గంలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని చేపడుతూ వినూత్న రీతిలో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే దిశగా పనిచేస్తున్నానన్నారు. ఇటీవల కేటీఆర్ ఇక్కడి సమావేశానికి వచ్చినప్పుడు గతంలో ఎంత మెజారిటీ వచ్చింది అంటే 37,000 అని చెప్పానని, ఇప్పుడు 50,000 దాటాలని ఆయన చెప్పారని అన్నారు. కానీ ఇప్పుడు మీ అందరిని చూస్తుంటే ఆ మెజారిటీ కంటే ఎక్కువనే వస్తుందన్నారు. బీఆర్ఎస్ లో ఇటీవల చేరిన రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్ అని, భవిష్యత్తు తెలంగాణ నిర్మాత కేటీఆర్ అని, వారి సారథ్యంలో భారత రాష్ట్ర సమితిలో ఎంతోమందిని యువ ప్రజా ప్రతినిధులు తయారు చేస్తున్నారని అన్నారు. ఇక్కడికి వచ్చినటువంటి యువత ఒక్కొక్కరు ఒక్కొక్క శక్తిగా పనిచేస్తారని, మల్టీ టాలెంటెడ్ గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ తూర్పు పశ్చిమ ఎన్నికల సమన్వయకర్త ఈగ మల్లేశం, పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ జనార్ధన్ గౌడ్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, సోదా కిరణ్, గుంటి రజిత శ్రీనివాస్, ఇమ్మడి లోహిత రాజు, అభినవ్ భాస్కర్, బొంగు అశోక్ యాదవ్, మానస రాంప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుతల సారంగపాణి, నార్లగిరి రమేష్, నయీముద్దీన్, పులి రజనీకాంత్, శివశంకర్, నలబోల సతీష్, సంపత్ రెడ్డి, కంజర్ల మనోజ్, నజీర్,ఖలీల్, జన్ను జకార్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- కారెక్కిన కార్పొరేటర్, ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన తూర్పు ఇంచార్జి
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్







**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలో కారు జోరు కొనసాగుతూనే ఉంది. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ప్రచారంలో అందరికంటే ముందు వరుసలో ఉండి దూసుకుపోతున్నారు. ఎమ్మెల్యే నరేందర్, తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ కు మరింత బలం చేకూర్చే విధంగా వరంగల్ 42వ డివిజన్ ఇండిపెండెంట్ కార్పొరేట ర్ గుండు చందన పూర్ణ చందర్, ఉద్యమ నాయకుడు, 2009లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అచ్చ విద్యాసాగర్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జనసేన తూర్పు ఇంచార్జి తాళ్లపెల్లి బాలు గౌడ్ నేడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్, వరంగల్ తూర్పు బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి బండా ప్రకాష్, ఎమ్మెల్యే, తూర్పు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారి వెంట డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు మాచర్ల సాంబయ్య పెద్ద కుమారుడు మాచర్ల శ్రీనివాస్ గత పది రోజుల క్రితం మృతిచెందగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని శాయంపేట ఎంపీటీసీ, ఉప సర్పంచ్ దైనంపల్లి జమున సుమన్ అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాజె రాజేందర్, వార్డు మెంబర్లు కోల కిషన్, ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎండీ రాజ్ మహమ్మద్, యూత్ నాయకులు శ్రీరామోజు ప్రదీప్ కుమార్, తట్ల సాయి, తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

## ఏల సుందర్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండల ప్రజలు కోతుల బెడదతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కోతుల స్వైరవిహారం నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని ఇటీవల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ప్రజలు కోరారు. దీంతో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుడు ఏల సుందర్ కు మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు తిరుపతి నుంచి పిలిపించిన మంకీ క్యాచర్స్ స్పెషల్ టీంలతో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలలోని వివిధ గ్రామాలలో బోన్లు ఏర్పాటు చేయించారు. ఆ బోన్లలో పడిన కోతులను అడవులలో వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్నమదూర్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం కోతులను పట్టేందుకు బోన్లను ఏర్పాటు చేయడంతో కోతులు అందులో పడ్డాయి. దీంతో ఏలసుందర్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత జర్నలిస్టుకు చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పరకాల నియోజకవర్గ రిపోర్టర్ గడ్డం బాలరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో చెయ్యికి తీవ్ర గాయం కావడంతో పరకాల మండలం నాగారం గ్రామంలో వారి స్వగృహంలో శనివారం పరకాల శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులకు అండగా ఉంటానని, నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి పెద్దన్నగా అండగా నిలుస్తానని, ఎన్నికల విధి నిర్వహణలో జర్నలిస్టులు జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబాన్ని ఆలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల వైస్ ఎంపీపీ చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాసం ఘరానా మోసం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్ మాల్ లో పని కోసం అప్పు తెచ్చి మరి డబ్బులిచ్చి పనిలో చేరారు. ఇప్పుడు మహిళలు, కార్మికులను పని మానేయండని అనడంతో దిక్కు తోచని స్థితిలో వారు నిరసన తెలిపారు. పోలీసుల జోక్యంతో గొడవ సర్దుమణిగింది.

# సౌభాగ్యలక్ష్మీ పథకం ప్రతి ఆడబిడ్డకు అండ

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలోని పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో శనివారం పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డికి గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఆడ బిడ్డకు సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా నెలకు రు.3000 అమలు చేస్తామంటూ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు రాజకీయ పార్టీలకు అతీతంగా అందజేశామని అన్నారు. ఏనాడు రైతు కరెంట్ కష్టాలకు గురికాలేదని, 24 గంటల కరెంట్ తో రైతు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ గేలిపించడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రతిపక్షాలకు తెలంగాణలో చోటులేదని అన్నారు. అనంతరం వెంకటాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి కారు గుర్తుకు వేటువేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి యువత భవిష్యత్తుకు బాటలు వేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొజ్జం రమేష్, ఎంపీటీసీ బొజ్జం రజిత, సర్పంచ్, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ రుణం తీర్చుకుంటాం



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని రామన్నగూడెం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు చీకటి జగదీష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఆయనతో పాటు ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ సభ్యులు పెరుమాండ్ల సుమలత మురళి, హైకోర్టు అడ్వకేట్ తవిసి ఉపేందర్, మాజీ ప్రజాప్రతినిధులు గాజుల బ్రహ్మం, యాటకాని వెంకన్న, గాజుల నవీన్, కనకం రవి, ఆకుతోట ప్రభాకర్, కొంతం ఉప్పలయ్య, మల్యాల సాయిలు, ఆకుతోట ఉప్పలయ్య, కామ్రేడ్ పల్లె రాజు, వెంకటస్వామి, కనకం దేవేందర్, ఆకుతోట గోపాల్, సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ భరత్ చందర్ రెడ్డికి రామన్నగూడెం ప్రజలు బతుకమ్మలతో కోలాటాలతో డప్పు వాయిద్యాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కాసం చిన్న లక్ష్మారెడ్డి, కాసం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల ఉసురు కేసీఆర్, కేటీఆర్, శంకర్ నాయక్ లకు తగులుతుందన్నారు. దళిత బంధు దళారీల చేతిల్లోకి వెళ్లిందని, పేద ప్రజలకు న్యాయం జరగలేదని మండిపడ్డారు. 1200మంది బలిదానాల వల్ల తెలంగాణ సహకారమైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకర శీను, బాబురావు, పాశం వీరన్న, కొరిసెట్టి వెంకన్న, కనకం సతీష్, ఆకుతోట సతీష్, సుంకర్ రాగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ రావుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను స్వాగతిస్తున్నాం



**వరంగల్ వాయిస్, సుబేదారి :** కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ని స్వాగతిస్తున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు తెలియజేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ నాయకులు సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలను కేటాయిస్తామని, బీసీ సబ్ ప్లాన్ రూపొందిస్తామని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లిస్తామని, ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బీసీ వృత్తిదారులకు పది లక్షల రూపాయల లోన్ ఇస్తామని, బీసీల రిజర్వేషన్లను పరిరక్షిస్తామనే హామీలతో పాటు వివిధ కుల సంఘాలకు ఇచ్చిన హామీలను స్వాగతిస్తున్నామని తెలియజేశారు. అలాగే పూలే విదేశీ విద్యా జ్యోతి పథకంపై కూడా స్పష్టమైన హామీ ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయబడ్డారు. బీసీలకు 34 శాసనసభ స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 23 శాసనసభ స్థానాలు కేటాయించి మోసం చేసినా బీసీ డిక్లరేషన్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ కొంతైనా తన తప్పు దిద్దుకుందని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీకి మేము ఇచ్చిన బీసీ అజెండాలోని అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వినయ్ చారి, యశ్వంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని 2,3, 4, 5 వార్డులలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఎన్నికలలో భాగంగా భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపించాలని ఓటర్లను వేడుకొంటూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తు, ఓటర్ల కు కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ఓటర్లను చైతన్యవంతులను చేసి ప్రజలను కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోడం ఉమేష్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, స్థానిక ఎంపీటీసీ మైస సుమలత భిక్షపతి, మండల రైతు అధ్యక్షుడు ఏనుగు లింగారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వారణాసి అజయ్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ ఏంజాల భిక్షపతి, మండల యూత్ నాయకులు తడక శ్రీకాంత్ గౌడ్, ఎడ్ల అనూష్ రెడ్డి, తాళ్లపెల్లి చింటూ గౌడ్, మాడగని రాంచందర్ గౌడ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మైస సురేందర్, బీఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మాడగాని నరేష్ గౌడ్, టీఆర్ఎస్వీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రాల సుమన్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, గోగుల అశోక్ రెడ్డి, మేకల శంకర్, కట్ల చంద్రకర్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, మూలగుండ్ల విజేందర్ రెడ్డి, దొడ్ల రాజారెడ్డి, జిట్ట ప్రకాష్, కార్యకర్తలు మేకల రాజు, మేకల తిరుపతి, గూటం బుచ్చిరెడ్డి, మాడగాని సురేష్ గౌడ్, గజ్జల రామకృష్ణ, మైస చింటూ కోలేపాక అంజిత్ డార్విన్, తాళ్లపల్లి చింటూ గౌడ్, బండ బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి మనోహర్, జిట్ట లింగారెడ్డి, ఏనుగు మనోహర్, దుంపేట పోశాలు, వాకిటి రాజిరెడ్డి, మేకల రాజు, మేకల శంకర్, గూటం బుచ్చిరెడ్డి, మేకల తిరుపతి, దుంపేటి పోషాలు, దుంపేట నాగరాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శనివారం 11, నవంబర్ 2023
www.warangalvoice.net

# ధనుక లస్టర్‌తో నాణ్యమైన అధిక దిగుబడులు

## తెలంగాణ డీజీఎం సునీల్ కుమార్



**వరంగల్ వాయిస్, పరకాల :** నడికూడ మండలం పులిగిల్ల చర్లపల్లి గ్రామంలో ధనుక వరంగల్ సేల్స్ మేనేజర్ కొత్త జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్చి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుక కంపెనీ తెలంగాణ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చి పంటలో లస్టర్ ను వాడడం వల్ల మిర్చి పంట పచ్చదనంగా ఉంటుందన్నారు. అధిక పూత పిందరాలుటను ఆపుతుందని, మిర్చి పంటపై ఆకు మచ్చ ,కాయ మచ్చను, బూడిద తెగులును అరికడుతుందని, అన్ని రకాల తెగుళ్లను నియంత్రించి పంటను దీర్ఘకాలికంగా సంరక్షిస్తుందని తెలిపారు. లస్టర్ ను ఎకరానికి 384 ఎం.ఎల్ ను వాడాలని సూచించారు. అలాగే వెట్ సిట్ ను ప్రతి మందులో 100ఎంఎల్ కలిపి వాడుకోవడంలో వలన వెట్ సిట్ పంటకు రక్షణ కవచంగా ఉండే మైనపు పొరలోకి చొచ్చుకుపోయే గుణాన్నిపెంచుతుందన్నారు. వెట్ సెట్ పిచికారి వ్యాప్తిని పెంచుతుందని, పిచికారి చేసిన వెంటనే మొక్క ఆకులు త్వరగా గ్రహించబడతాయని, మొక్కను తిరిగి తేమగా చేయడంతో పాటు పునః పంపిణీ చేస్తుంది అని తెలిపారు. వారు మాట్లాడుతుండగా మిర్చి రైతులు మాకు మిర్చి మొక్కలు చనిపోతున్నాయని తెలిపారు. దానికి ఏరియా మేనేజర్ శ్రీరామ్ మాట్లాడుతూ ధనుక కంపెనీలో స్ప్రోర్నిల్ ఎకరానికి రెండు లీటర్లు డ్రించింగ్ చేయడం ద్వారా దానిని నివారించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ర ఏరియా మేనేజర్ శ్రీరామ్ టెరిటరీ మేనేజర్ జితేందర్ రెడ్డి, టీ.ఎస్.ఓ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటేషన్ వచ్చిన కరీంనగర్ బీడీఓ స్వామి, హరీష్,ప్రేమ్ సాగర్, అధిక సంఖ్యలో మిర్చి రైతులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వేల కొట్లు దోచుకున్నారు

### బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఒకప్పుడు దూరపు కొండలు నునుపు అంటే చంద్రగిరి గుట్టలు గుర్తికొచ్చేది కానీ ఇప్పుడు ఆ గుట్టలు మాయం అయ్యాయని అన్నారు. ఈ కేసీఆర్ దేశంలోనే నెం.1 తాగుబోతుల రాష్ట్రంగా తెలంగాణను మార్చాడని మండిపడ్డారు. రైతులను, బీసీలను, దళితులను, యువకులను మోసం చేశారని విమర్శిచారు. బెల్టు షాపులు పోవాలంటే, బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డబ్బులు నమ్ముకున్నాయి నేను మాత్రం మిమ్మల్నే నమ్ముకున్నానని నన్ను దీవించండని కోరారు. కొగిల్వాయి, సింగరాజుపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఈ కేసీఆర్ ను, చల్లా ధర్మారెడ్డిని బొంద పెట్టకపోతే ఆ దేవుడు కూడా మనల్ని కాపాడలేడని హెచ్చరించారు. కాళేశ్వరం పేరు చెప్పి కేసీఆర్ వేల కొట్లు దోసుకున్నారని ఆరోపించారు. పరకాలలో అభ్యర్థి లేక నర్సంపేట నుంచి అరువు తెచ్చుకుంది కాంగ్రెస్ పార్టీ, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఒక ఇంట్లో అవ్వకు అయ్యకు ఇద్దరికీ పింఛన్లు ఇస్తామన్నారు. నవంబర్ 30న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ విశ్వరూప మహాసభకు తరలిన కేయూ ఉద్యోగ, విద్యార్థులు



**వరంగల్ వాయిస్, కే యూ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ హైదరాబాదులో నిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభకు కాకతీయ యూనివర్సిటీ నుండిమాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి డాక్టర్ వడ్డేపల్లి మధు మాదిగ ఆధ్వర్యంలో కాంట్రాక్చ్యువల్ టీచర్స్, పార్ట్ టైం లెక్చరర్స్ మాదిగ పరిశోధక విద్యార్థులు తరలి వెళ్లారు. కార్యక్రమంలోప్రొఫెసర్ పోదేటి శ్రీనివాస్, డాక్టర్ రవీందర్, డాక్టర్ భిక్షపతి, డాక్టర్ సత్యజుల, డాక్టర్ చిలువేరురాజ్ కుమార్, డాక్టర్ దాసయ్య, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ సంజీవ్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ నాగేశ్వర్, డాక్టర్ రవి, డాక్టర్ స్వామి, మందా భాస్కర్, కిరణ్, సంపత్ బయలుదేరారు.

## డోర్నకల్‌లో అభివృద్ధి శూన్యం



**వరంగల్ వాయిస్, బయ్యారం :** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి శూణ్యమని ప్రముఖ పారిశ్రామికవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, కిసాన్ పరివార్ ట్రస్ట్ చైర్మన్ నూనావత్ భూపాల్ నాయక్ అన్నారు. ఈ వెనుకబడిన డోర్నకల్ నియోజకవర్గం నుంచి నన్ను గెలిపిస్తే సాఫ్ట్ వేర్ కంపెనీ పెట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి కాళ్ల మీద వారే నిలబడే విధంగా తయారు చేస్తానన్నారు. అదే విధంగా రైతులకు షుగర్, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు నిర్మించటమే కాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొలుపుతానని అన్నారు. తట్టుపల్లిలో వంద ఎకరాల భూమిలో విత్తన పరిశోధన సంస్థను పెట్టి రైతు సోదరులకు మేలిరకపు విత్తనాలను తక్కువ ధరలకు సరఫరా చేస్తానని పేర్కొన్నారు. అమెరికాలో మంచి ఉద్యోగాన్ని వదిలిపెట్టి ఇండియాకి వచ్చి పేద ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు సేవ చేస్తున్నానని చెప్పారు. నా సేవలు పొందాలంటే నాకు అన్ని వర్గాల ప్రజలు ఓటు వేసి గెలిపించిఅసెంబ్లీకి పంపాలని కోరారు.

## ఎర్రబెల్లిపై అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి



**వరంగల్ వాయిస్,దేవరుప్పుల :** బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అభ్యర్థిత్వాన్ని విత్ డ్రా చేసుకున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దేవరుప్పుల యూత్, సోషల్ మీడియా నాయకులు ఎస్ఐ శ్రావణ్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దయాకర్ రావు పై, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని విత్ డ్రా చేసినట్లు కొందరు సోషల్ మీడియా, వాట్సప్ ,ఫేస్ బుక్, మధ్యమాలలో తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఈ తప్పుడు ప్రచారం నమ్మవద్దని, ప్రచారం చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ప్రచారాలు జరగకుండా దేవరుప్పుల యూత్, సోషల్ మీడియా నాయకులు ఎస్సై శ్రవణ్ కుమార్ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు దాసగని భరత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె రమేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాముని నరసింహస్వామి, మండల యూత్ ఉపాధ్యక్షుడు జోగు సోమరాజు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పందబోయిన మధు ముదిరాజ్, నవీన్, పాల్గొన్నారు.

## జోష్‌గా సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగానే రామరాజు పల్లి, నిర్మాల గ్రామాలలో పల్లా సుందర్ రాంరెడ్డి ఇంటింటిక, గడప గడప ప్రచార కార్యకమంలో పాల్గొని కార్యకర్తలలో జోష్ పెంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, దాసగాని భరత్, రాజు, నర్సింహ, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్ లు, కార్యకర్తలు, యువజన నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం శాయంపేట, కొప్పుల గ్రామాలలో శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, సర్పంచ్ కూలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్, గుర్రం రవీందర్, సుధాకర్, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, మాజీ సర్పంచ్ వల్పదాసు చంద్రమౌళి, నాయకులు వినుకొండ శంకరాచారి, పొడిశెట్టి గణేష్, చింతల భాస్కర్, మారేపల్లి మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** నియోజకవర్గంలోని మునిసిపాలిటీ పరిధిలోని ఫిరంగి గడ్డ ప్రాంతంలోని వడ్డెర కులానికి చెందిన బొంత రంగనాథ్ ఆధ్వర్యంలో శనివారం 100మంది ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో ఉరుసు శ్రీను, బొంత పర్వతాలు, ఆలకుంట యాకయ్య, శివరాత్రి ఎల్లయ్య, స్వామి, బొంత వెంకన్న, సోమయ్య, ఓర్సు ఎల్లయ్య, మల్లయ్య, ఆలకుంట్ల ఎర్రయ్య, శివరాత్రి అబ్బయ్య, బొంత స్వామి, కర్రే సారయ్య, పందుల ఎల్లయ్య, సూర ఉప్పలయ్య, బొంత సుధాకర్, పరుశరాములు, తిరుపతి, యాకయ్య చంటి సోమయ్య, రాపేను రాజేష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండీ అప్సర్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, చోటు వలి, మాజీ జడ్పీటీసీ కమ్మగాని ప్రభాకర్ గౌడ్, కంటెస్టెడ్ జడ్పీటీసీ బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిదిరాల కుమారస్వామి, కౌన్సిలర్ సమ్మెట సుధీర్, మాజీ వార్డు సభ్యులు సెలివెరు శ్రీధర్ యాదవ్, పట్టణ కార్యదర్శి కొండేటి బాలకృష్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రమేష్, గ్రామ నాయకులు గంగాధర్ రావు, పాపారావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలంలోని పాత ముద్దుపురం గ్రామం మాజీ ఉపసర్పంచ్ ననుమస కరుణాకర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి అధ్వర్యంలో పాత ముద్దుపురం గ్రామానికి చెందిన 70మంది మహిళలలు శనివారం బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మీరందరూ కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. అదే గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చేరిన వార్డు మెంబర్ మంజుల, ఆకుల రమాదేవి, కుసుమ పద్మ, ముత్యాల రమాదేవి, సౌందర్య, సిద్ధ లక్ష్మి, పోలేపల్లి విజయ, అంజివీడు సరస్వతి, మంచిక మల్లికాంబ, మంచిక లావణ్య, వల్ల ఐలమ్మ, ములుక తిరుపతి, సుంకరి నరసయ్య , మంచిక కరుణాకర్ ల కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మండల ఉపాధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ బూత్ ఏజెంట్ ననుమాస రాధిక , ఆకులకవిత పోలేపల్లి భిక్షపతి, షేక్ పాషా, పటాన్ యాకూబ్, అయోం, మాదాసి రాజేందర్, మాదాసి సునీల్, వల్ల ఉప్పలయ్య, గాండ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యం స్థాపించుకొందాం : వరికెల కిషన్ రావు



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతుకు మేలు చేసే పార్టీలనే గెలిపించి, రైతు రాజ్యం స్థాపించి, రైతును రక్షించుకుందామని తెలంగాణ రైతు రక్షణ సమితి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓటు అనే ఆయుధం మన చేతిలో ఉంది. రైతులు పండించిన పంట సాగు ఖర్చుకు మూడు రేట్లు ఉండే విధంగా కనీస మద్దతు ధర నిర్ణయించి, ఎంఎస్ పీకి చట్టబద్ధత ప్రకటించి, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. తప్పించు కోలేని అత్యవసర ఖర్చులు వచ్చినప్పుడు ప్రైవేట్ అప్పుల బారిన పడకుండా ప్రతి రైతుకు, కౌలు రైతులకు పంట రుణాలు అదనంగా షూరిటీ లేకుండా బ్యాంకుల ద్వారా ఐదు లక్షలు రుణ సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో, రాష్ట్ర జనాభాలో 50శాతం పైగా వ్యవసాయం పైన ఆధారపడిన ఉన్న రైతులందరం మన సమస్యలు తీరుస్తామని మేనిఫెస్టోలో ప్రకటించే పార్టీలకే మన ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత వైద్యం, విద్య

## భూపాలపల్లి బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బీజేపీ అధికారంలోకి రాగానే ఉచితంగా వైద్యం, విద్యను అందిస్తామని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ బీజేపీ గెలిస్తే రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి అవుతారని ఆకాంక్షతో నియోజకవర్గ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి సమక్షంలో శనివారం పెద్ద కోడెపాక గ్రామంలోని యువకులు మురారి, పవన్, వేములపల్లి భరత్, దాసరి రాకేష్, దాసరి నరేష్, జాలిగెప్ శ్రావణ్, పిట్టల వెంకటేష్, ముల్కనూరి మోహన్, సాదు రవి పార్టీలో చేరారు. వారికి కీర్తి రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి, అసెంబ్లీ కోక్ కన్వీనర్ తాటికొండ రవి కిరణ్, మండల అధ్యక్షుడు గడ్డం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల కోశాధికారి కుక్కల మహేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించడం అలవర్చుకోవాలి

## మోటివేషనల్ స్పీకర్ కె.దామోదర్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన ఆలోచనలు చేసినప్పుడే ఉన్నతంగా ఎదుగుతారని మోటివేషనల్ స్పీకర్, హనుమకొండ సీడబ్ల్యూ సీ మెంబర్, కజాంపురం దామోదర్ అన్నారు. శనివారం కాజీపేటలోని విజేత హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. విద్యార్థి దశలో విద్యపై దృష్టి సారించాలని, ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని తదనుగుణంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. విద్యతో పాటు, సహ విద్యా కార్యక్రమాలైన, క్రీడలు, సాంస్కృతిక, క్విజ్ తదితర పోటీల్లో పాల్గొనాలని అన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రతి విద్యార్థికి దేశభక్తి, సామాజిక సేవ ధృక్పథం ఉండాలని అప్పుడే వ్యక్తిగతమైన మీ ఎదుగుదల, మీతో పాటు సమాజానికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇటీవల కాలంలో చాలామంది విద్యార్థులు అనేక ఆవాంఛనీయ ఆలోచనలు చేస్తూ అసాంఘిక, అమానుషమైన అలావాట్లకు గుర్తై విలువైన తమ జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు. టీనేజ్ లో విద్యార్థులు ప్రేమ పేరిట అక్రమ లైంగిక కార్యకలాపాలకు పాల్పడుతూ ఒకవైపు తల్లిదండ్రులకు తీరని అవమానం, శోకం కలిగిస్తూ తమ విలువైన విద్యావ్యాసంగాన్ని చేజేతులా విచ్ఛిన్నం చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి తప్పుడు ఆలోచనలకు బలికాకుండా తమను తాము కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచి ఎదుగుతూ, మీ గమ్యంవైపు ఎదుగుతున్న క్రమంలో తమను నిరంతరం తప్పుదారి పట్టించే అనేక చెడు అలవాట్లను, తప్పుడు ధోరణులను ప్రేరేపించే దుష్టశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు తగు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సూచించారు. అల్లారు ముద్దుగా పెంచి పెద్దజేసిన తల్లిదండ్రులకు తలవంపులు తెచ్చే, తమ గురువులు, మిత్రులు, ఈ సమాజం అసహ్యించుకునే ఏ తప్పు పని విద్యార్థులు చేయగూడదని, తమ లక్ష్యం 'ఉన్నతంగా ఎదగడం' అని మరిచిపోవద్దని అన్నారు. ఈ సమాజాన్ని అనేక విధాలుగా ఉన్నత దశకు తీసుకొచ్చిన అనేకమంది శాస్త్రవేత్తల, మేధావుల, తత్వవేత్తల జీవిత చరిత్రలను చదివి వారి నుంచి స్ఫూర్తిని పొందాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు బండి కల్పన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రంమంలో సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, పాఠశాల కరెస్పాండెంట్ బండి ప్రదీప్, ఉపాధ్యాయులు వీరన్న, కుమారస్వామి, ఝాన్సీ, పూజ, దివ్య , రమ్య, రాధిక, నాగమణి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రంగు రాజు, పూర్ణచందర్, బొజ్జం పరశురామ్, భయ్యా శ్రీనివాస్, కలువారి అభినయ్, క్యాతమొండి గణేష్, మోడే ప్రశాంత్, శ్రీకాంత్, ప్రశాంత్, తాళ్ల బన్నీ, రంగు రాజశేఖర్, వెంకటేశ్వర్లు, మోడే రమేష్, దుమాల విజయ్ తదితరులు ఉన్నారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ , బీజేపీ పార్టీకి చెందిన వారు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారి సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత 60ఏండ్ల కాలంలో ప్రజలు మెచ్చే సంక్షేమ పథకాలు చేయలేదని,గడిచిన 10 ఏండ్ల కాలంలో బి.ఆర్.యస్.పార్టీ , ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ లాంటిదని దానిలో ఎవరూ ఉన్న మునగడం తప్ప ఎలాంటి ఉపయోగం లేదన్నారు. పార్టీలో చేరిన వారు సిలువేరు శ్రీనివాస్, మంగలపల్లి బాబు , రాజు, జంపయ్య, సిలువేరు సుధాకర్ , ఉర రాకేష్ రావు , బొచ్చు సదన్ కుమార్ , దొగ్గేలా సంతోష్ , సిలువేరు హరీష్ , సిలువేరు వసంత,సిలువేరు శ్రీధర్ , సిలువేరు కిషన్ , కొత్తూరు శివాజీ , సిలువేరు శ్రీకాంత్ , మామిడి బాబు , సిలివేరు సురేష్ , పొల్నిని శ్రీనివాస్ , ఒరుగంటి రాజేందర్ , సిలువేరు భిక్షపతి, క్యాతం రాజయ్య , ఉర శిరీష్ , ముస్కె నవీన్ , ముస్కె రవితేజ, సిలువేరు సమర వర్ధన్ , ముస్కె మోహన్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు

## నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రెండు పర్యాయాలు అధికారంలో ఉండి ఏం చేశారని, ఇప్పుడు ఏం చేస్తారని, బీఆర్ఎస్ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే మొదటి నెలలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన తెలిపారు. హనుమకొండ విశాల్ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మన నిధులు, నీళు ,, నియామకాల ఆకాంక్షతో ఏర్పడిన తెలంగాణలో ప్రజల ఆశలు అడియాసలు అయ్యాయని, బాగు పడ్డారంటే అది కేవలం కేసీఆర్ కుటుంబమేనని దుయ్యబట్టారు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. నిరుద్యోగుల చావులు, రైతుల ఆత్మ హత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్ప ఏమీ లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చింది. బ్యారేజ్ ప్లానింగ్, డిజైన్ సరిగా లేదని తేల్చింది. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ ఆపరేషన్ మెయింటెనెన్స్ వైఫల్యం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయని ఆవేదన వ్యకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 35 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కు రూపొందిస్తే కేసీఆర్ రిడిజైన్ పేరుతో వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రజా దీవెన యాత్రతో మేము డివిజన్ లో ఇంటింటికి తిరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహిళలు హారతులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం లేదన్నారు. అదే బీఆర్ఎస్ పార్టీలో డబల్ బెడ్ రూమ్ లు ఉన్న డివిజన్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. ప్రజల సొమ్ములతో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొదటి నెలలోపే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. భూకబ్జాదారులపై చర్యలు తీసుకుంటామని, పేద ప్రజలకు రక్షణ కలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా మైనారిటీ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, టీపీసీసీ ఎస్సీ డిపార్టుమెంటు కోఆర్డి నేటర్ ఎంపీ ఆనంద్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పార్లమెంట్ 7నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకొని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే గారికి గిఫ్ట్ గా ఇస్తామని, ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా, మాజీ కేంద్ర మంత్రి, మహబూబాబాద్ మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బలరాం నాయక్ మాట్లాడుతూ 2009లో ఎంపీ టికెట్ ఇచ్చి కేంద్రమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, మహబూబాబాద్ పార్లమెంట్ 7నియోజకవర్గాల్లో తిరిగి ప్రచారం చేసి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను గెలిపించి సోనియా గాంధీ, రాహూల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లకు బహుమతిగా ఇస్తానని తెలిపారు. అదే విధంగా తను పార్టీ మారుతున్నారని వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని పేర్కొన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల యాదవ్ రెడ్డి, మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణపురపు అంజయ్య, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ అశోక్, నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు రామ్ శెట్టి వీరేందర్, సీనియర్ నాయకులు బాబురావు, ఎండీ హారున్, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ నాయక్, గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయక్, ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్సారీ, యువజన కాంగ్రెస్ నాయకులు సిద్దు నాయక్, తుళ్ల ప్రణయ్, పూర్ణ చందర్, రాందాస్, షేక్ రిజ్వన్, ఇంతియాజ్, భాను, సాగర్, సయ్యద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నియంత పాలన నుంచి విముక్తి కోరుకుంటున్న ప్రజలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** నియంత పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండలంలోని పెద్ద కోడెపాక గ్రామానికి చెందిన గౌడ సంఘం పాలకవర్గం అధ్యక్షుడు తడుక శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మార్క జితేందర్, గ్రామ ఉపసర్పంచ్ గట్టు సుజాత రవి, పాలకవర్గ సభ్యులు తడుక తిరుపతి, తడుక శ్రీనివాస్, తడుక రవి, గట్టు అశోక్, ఐలి నరేందర్, రాపర్తి సమ్మయ్యతో పాటు గౌడ కులస్తులు సుమారుగా 200మంది, శాయంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యురాలు వల్పదాసు శ్వేత వెంకటరమణ, గ్రామానికి చెందిన పాలకవర్గ సభ్యురాలు ఒంటేరు సునీతలు శనివారం గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు తడక కుమారస్వామి, తిరుపతి, చిందం రవి, మారపల్లి బుజ్జన్న, బాసని శంకర్, వైనాల కుమారస్వామి, హైదర్ రాజిరెడ్డి, మామిడిపల్లి సాంబయ్య, రవిపాల్, కట్టయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, బక్కన్న, జగన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## దేశిని చినమల్లయ్య ఆశయాలను కొనసాగిస్తాం

### హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** దేశిని చిన మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. చిన మల్లయ్య వర్ధంతి సందర్భంగా చిగురు మామిడి మండలం బొమ్మనపల్లిలో మల్లయ్య విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించిన అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. దేశిని చిన మల్లయ్య ఈ ప్రాంతానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మల్లయ్య కీలక పాత్ర పోషించారని తెలిపారు. నిరాడంబరంగా జీవనం సాగించి సీపీఐ పార్టీకి చిన్న మల్లయ్య విశిష్ట సేవలు అందించారని పొన్నం అన్నారు. దేశిని చిన్న మల్లయ్య మృతి చెందినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గరలో ఉన్నా కూడా అంత్యక్రియలకు హాజరు కాకపోవడమే కాక, కనీసం సంతాపం కూడా ప్రకటించలేదని అన్నారు. దేశిని చిన్న మల్లయ్య పేరు మీదుగా ప్రభుత్వం ఒక పథకం ప్రవేశ పెట్టి, ఈ ప్రాంతానికి సేవలందించాల్సి ఉండేదని అన్నారు. దేశిని చిన్న మల్లయ్య వారసుడిగా తన ఆశయాలను కొనసాగిస్తానని పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు లింగ మూర్తి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిత్తారి రవి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, గౌడ సంఘనాయకులు, దేశిని చిన మల్లయ్య అభిమానులు, కాంగ్రెస్, సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'వర్ధన్నపేట గడ్డమీద గులాబీ జెండా' పాటను విడుదల చేసిన అరూరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ తన నివాసంలో 'వర్ధన్నపేట గడ్డమీద గులాబీ జెండా' పాటను విడుదల చేశారు. జర్నలిస్ట్ తాళ్లపల్లి తిరుపతి లిరిక్స్ నిర్మాణ సారథ్యంలో నిర్మించిన పాటకు శ్రీనగర్ కాలనీలోని మణి జిన్నా స్టూడియో యజమాని, సినీ సంగీత దర్శకుడు మణి జిన్నా స్వరాలు సమకూర్చగా వినాయక్ గానం చేశారు. హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, హసన్ పర్తి మండల ఒకటో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గూడూరు తిరుపతి, యూత్ అధ్యక్షుడు గుండా యుగంధర్, ప్రధాన కార్యదర్శి కోడం సందీప్, ఉపాధ్యక్షుడు మడ్డి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హసన్‌పర్తి పద్మశాలి సంఘం నాయకులు భిక్షపతి, బీఆర్ఎస్ యూత్ నాయకులు జన్ను యువరాజ్ అరూరి రమేష్ గెలుపునకు సహకారం అందించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ కు పాట నచ్చడంతో దేవన్నపేటలోని రాజేశ్వర గార్డెన్స్‌లో మరోసారి ఆవిష్కరించి, ప్రజల కోసం వినిపించారు. పాట రచయిత మరియు నిర్మాత తాళ్ళపల్లి తిరుపతి ని, సహకరించిన ప్రతి ఒక్కరికీ అరూరి రమేష్ అభినందనలు తెలిపారు. పాట విన్న ప్రజలు కేరింతలతో డాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హుస్నాబాద్ గడ్డ, బీఆర్ఎస్ అడ్డ



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఎల్కతుర్తి మండలం సూరారం, వల్భాపూర్, నారాయణపూర్, ఎల్కతుర్తి, దండెపల్లి, కోతులనడుమ, శాంతినగర్ గ్రామాలలో జరిగిన బూత్ కమిటీ సమావేశాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కుమారుడు బీఆర్ఎస్ యువ నేత ఇంద్రనీల్ పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. హుస్నాబాద్ లో పటిష్టమైన నాయకత్వం కలిగిన పార్టీ, ప్రజల మన్ననలు పొంది తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకొని గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసే విధంగా బూత్ కమిటీ సభ్యులు సమాయత్తం చేసి గులాబీ శ్రేణుల సత్తా చాటాలని, ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## చల్లా ధర్మారెడ్డికి ఆర్ఎంపీల మద్దతు



**వరంగల్ వాయిస్, నడికూడ :** నియోజకవర్గంలోని పరకాల, నడికూడ మండల ఆర్ఎంపీ డాక్టర్లు, పరకాల బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలుపుతూ వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ ఎంపీ డాక్టర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని, ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉంటాయని, మరోసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అవుతారని, మా సంపూర్ణ మద్దతు బీఆర్ ఎస్ పార్టీకేనని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు మద్దతు తెలపడం సంతోషంగా ఉందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోయేది లేదని, ప్రజలకు మరింత సేవ చేస్తామని అన్నారు.

## నన్నపునేని గెలవాలని పూజలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నన్నపునేని నరేందర్ భారీ మెజార్టీతో గెలవాలని 22వ డివిజన్ లోని పోచం మైదాన్ హనుమాన్ దేవాలయంలో 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మావురపు గీతా విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్ బసవరాజు కుమార్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డివిజన్ లో ప్రచారం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సురేఖ గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ గెలుపు ఖాయమని మద్య విమోచన ప్రచార కమిటీ మాజీ డైరెక్టర్ దాసి రాందేవ్ ప్రకటించారు. కరీమాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు రూపు రేఖలు మారాలంటే కొండా నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజల మన్నలను సురేఖ పొందారన్నారు. దొరల పాలనలో యువత, మహిళలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. వాడవాడలా వెలిసిన బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారుతోందని, దీనికి అలవాటు పడిన యువత చిన్న వయసులోనే మృత్యువాత పడుతున్నారన్నారు. దీంతో మధ్య వయసులోనే ఎంతోమంది వితంతువులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈపరిస్థితి నుంచి బయటపడాలంటే కొండా సురేఖను భారీ మెజార్టీతో గెలిపించాలని రాందేవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని రాంనారాయణ, తాళ్లపెల్లి సందీప్ స్వామి పాల్గొన్నారు.



# భూపాలపల్లిలో.. కారు జోరు

- గడ్డం కేశవమూర్తి



## గులాబి జెండా ఎగురడం ఖాయం

### భారీ మోజార్టీయే లక్ష్యం

### ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

### ప్రచారంలో దూకుడు పెంచిన గండ్ర దంపతులు

అభివృద్దే అతడి మొదటి ప్రాధాన్యం, ప్రజల కోసం రాజకీయం తప్ప, తమ వారి కోసం కాదని నమ్మి నేత. ప్రజలకు ఆపదొస్తే దానికి అడ్డుగా నేను నిలుస్తానని చాటిచెప్పిన వ్యక్తి , ప్రజల మనిషి గండ్ర వెంకటరమణారెడ్డి.. రాజకీయాల ద్వారా ప్రజలకు విస్తృతంగా సేవ చేయవచ్చని నమ్మిన ఆయన మరోసారి భూపాలపల్లిలో గెలిచేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 30న జరిగే ఎన్నికలో విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే గండ్ర దంపతులు తమ దూకుడును పెంచారు.

భూపాలపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను మరోమారు ఎగురవేస్తామని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. 'వరంగల్ వాయిస్ ప్రతినిధి'తో ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టించి పనిచేస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రతి కార్యకర్త సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మీరందరూ ఆలోచన చేసి బీఆర్ఎస్ కు అండగా ఉండాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అభివృద్ధిలో నంబర్ వన్ చేశారు. పల్లెలు, పట్టణాలు బాగుపడ్డాయి. ప్రగతి కొనసాగింపునకు మరోసారి బీఆర్ఎస్ ను దీవించాలని గండ్ర వెంకట రమణారెడ్డి కోరారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను ఆగం చేయొద్దు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మొద్దు అని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అంటేనే చోర్ టీం అని ఆయన విమర్శించారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, బీజేపీ కోవర్ట్ అని ఆరోపించారు. తెలంగాణకు తీరని ద్రోహం చేసింది కాంగ్రెస్, బీజేపీ లేనని, ఆ పార్టీల వల్లే తెలంగాణ చాలా నష్టపోయింది. సకల జనులంతా కలిసి సాధించుకున్న ప్రజా తెలంగాణపై మాట్లాడే అర్హత ఆ పార్టీలకు లేదని గండ్ర మండిపడ్డారు.

### ఆశీర్వదించండి.. సేవకుడిగా పనిచేస్తా...

ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని గండ్ర వెంకట రమణారెడ్డి తెలిపారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే రాష్ట్రం ఆగమైతదని 50ఏళ్ల కింద మన పూర్వీకులు చేసిన తప్పులు ఇప్పుడు మళ్లీ చెయ్యొద్దన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని.. ఇది ఇలాగే కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ ను ఆశీర్వదించాలని రమణారెడ్డి కోరారు. నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో కారు పార్టీ పుట్టించే మంటల్లో కాంగ్రెస్, బీజేపీ దహించుకుపోవాలన్నారు.





రాష్ట్రంలో పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రామ్ రామ్.. దళితబంధుకు జై భీమ్.. కరెంటు కాటకలుస్తది.. మన పరిస్థితి మొదటికి వస్తదని వెంకటరమణారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లలో ఇచ్చిన, ఇవ్వని హామీలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిందని, సీఎంగా మూడోసారి కేసీఆర్ ను, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గండ్ర విజ్ఞప్తి చేశారు.

### 'గండ్ర'కు 50వేల మెజార్టీ ఇస్తాం..

భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రగతి ప్రదాత గండ్ర వెంకటరమణ రెడ్డికి 50 వేలకు పైగా ఓట్ల మెజార్టీ ఇస్తామని వివిధ సంఘాల ప్రతినిధులు తెలిపారు. పలు మండలాల్లో ఆయనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. 2018లో వచ్చిన ఓట్ల మెజారిటీ తగ్గకుండా ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతినబూనారు. గండ్రకు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తామన్నారు. ప్రజా సేవకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే ఆయనను తప్పక గెలిపిస్తామన్నారు. బీజేపీ, కాంగ్రెసు ఓడించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకుగాను ఎమ్మెల్యేగా తనకు మరోసారి ఛాన్స్ ఇవ్వాలని సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజల కోసమే పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

### కేసీఆర్ పాలనలో కరువులేదు..

పదేళ్ల కేసీఆర్ పాలనలో కరువు లేదు.. కర్ఫ్యూ లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరువు, కర్ఫ్యూ లు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అంటేనే మాటలు, మూటలు అని ఆరోపించారు. అందరం కలిసి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, దక్షిణ భారతదేశంలో హ్యాట్రిక్ కొట్టిన సీఎంగా రికార్డు సృష్టించాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కారు జోరును చూస్తున్న ప్రతిపక్ష పార్టీలన్నీ బేజారవుతున్నాయని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రజల్లో ఆదరణ, పలుకుబడి లేని నాయకులు వారంటీ, గ్యారెంటీ లేని ఆరు పథకాలతో ముందుకు వస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ నిరంతరం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం కష్టపడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అవలంబిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తూ ముందుకు తీసుకెళుతున్నామన్నారు. అబద్దాల హామీలతోని ప్రతి ఎన్నికల్లో ముందుకు వస్తున్న ప్రతిపక్ష నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎన్ని ప్రచారాలు చేసినా కాంగ్రెస్ పార్టీ ఇప్పుడున్న సీట్లు కూడా నిలబెట్టుకోలేని స్థితిలో ఉన్నాయని గండ్ర వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రజలు సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారన్నారు. రాష్ట్రం కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటెయ్యాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు.

### పథకాలే బీఆర్ఎస్ విజయ సోపానాలు ..

భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

భూపాలపల్లి ప్రగతి ప్రదాత.. ప్రజల మనిషి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పిలుపునిచ్చారు. గండ్ర గెలుపుతోనే భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. రమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ విజయసోపానానికి బాటలు వేస్తాయన్నారు. ఆరు దశాబ్దాలకు పైగా అధికారాన్ని అనుభవించిన కాంగ్రెస్ పార్టీ చేయని పనులను గత పదేళ్లలో సీఎం కేసీఆర్ చేశారన్నారు. మా పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టి ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ పార్టీ హామీలు ఇస్తున్నదన్నారు. మా ప్రభుత్వం చేసిన మంచి పనులే మమ్మల్ని తిరిగి సీఎంగా కేసీఆర్ మరోసారి గెలిపించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో ఎన్నికల పోరు ఏకపక్షమేనని బీఆర్ఎస్ భారీ మెజార్టీతో మరోసారి అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీబలం, బలగం కేసీఆరేనని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని గండ్రజ్యోతి పేర్కొన్నారు.








శనివారం 11, నవంబర్ 2023
www.warangalvoice.net



# ప్రభుత్వ వ్యతిరేకతతో కాంగ్రెస్ గెలుస్తోంది

**కాంగ్రెస్ నాయకులు కొండా సురేఖ-మురళీధర్ రావు**

**కాంగ్రెస్‌లో చేరిన తాజా, మాజీ కార్పొరేటర్లు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణాలో బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకతే రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వస్తుందని కాంగ్రెస్ మాజీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ-మురళీధర్ రావు అన్నారు. శనివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కొండా దంపతుల ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు అధికార పార్టీకి చెందిన చెందిన తాజా, మాజీ కార్పొరేటర్లు, పలువురు పార్టీ కీలక నేతలు కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కొండా దంపతులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నుంచి రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజు, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ, బత్తిని వసుంధర, తత్తరి లక్ష్మణ్, బాసాని శీను, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బిల్లా పవన్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, జన్ను ప్రసన్న, బ్లాక్ నాయకుడు గోరంటల రాజు, 23వ డివిజన్ ప్రెసిడెంట్ కొక్కుల సతీష్, తోట వేణు తదితరులు మరో 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరడం శుభ సూచకం అన్నారు. వరంగల్ తూర్పులో అభివృద్ధి ఏం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని, కొండా దంపతులు చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని అన్నారు. నిరుద్యోగం పెరిగి జీవనోపాధి లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, అధికారం, హంగు ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. వరంగల్ నగరం ఇప్పటి నుంచి చిన్న వర్షాలకే ముంపుకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా శాశ్వత పరిష్కారం చూపలేకపోయారన్నారు. వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆ తర్వాత సమస్యను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ



జోరులో ఉందని, అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలకు లొంగకుండా ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ అనునిత్యం పేదల కష్ట సుఖాల్లో పాలుపంచుకునే నాయకులు కొండా దంపతులని, కొండా సురేఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.

# గండ్ర రమణారెడ్డి గెలుపే లక్ష్యం

**జోరుగా కారు పార్టీ ఇంటింటి ప్రచారం**

**ఎమ్మెల్యేను మళ్లీ అసెంబ్లీకి పంపాలి**

**భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**



**వరంగల్ వాయిస్, రేగొండ :** రాష్ట్ర సంక్షేమం పథకాలతో పరుగులు పెట్టించిన ముఖ్యమంత్రి కేసీఆర్, భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి కారు గుర్తుకు ప్రజలు ఆశీర్వదించి ఓటేసి అసెంబ్లీకి పంపించాలని వరంగల్ రూరల్ జడ్పీ చైర్ పర్సన్, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఎన్నికల్లో ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొనగా, మండల పార్టీ అధ్యక్షుడు మటిక సంతోష్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నకోడపాక, బాలయ్యపల్లి, రాజక్కపల్లి, విజ్జయ్యపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్నిఅభివృద్ధి పథకాలను వివరిస్తూ, మహిళలకు బొట్టు పెట్టికారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం గ్రామాలలో జరిగిన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు మటికే సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్, భూపాలపల్లి పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై గ్రామంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ కారు గుర్తును పరిచయం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ అలాగే ఆ పథకాలను పేద ప్రజలకు అందేలా ప్రతి ఒక్కరి ఇంటికి చేరేలా నిరంతరం కష్టపడిన భూపాలపల్లి శాసనసభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డికి మరొకసారి అవకాశం ఇవ్వాలని ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని అడగడం జరిగింది. అలాగే ఈ ఎలక్షన్ లో కూడా ఒకసారి మళ్లీ ఆశీర్వదించాలని, మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తాడనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్, మండల పార్టీ కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, సుల్తాన్ పూర్ సర్పంచ్ అంబాల చందు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్, ఎంపీటీసీ హమీద్, గండు కుమార్ గౌడ్, సర్పంచులు గుండు బుచ్చమ్మ, బుర్ర భాగ్యలక్ష్మి, పాత పెల్లి సంతోష్, జూపాక నీలా నీలంబరం, గోరికొత్తపల్లి సోషల్ మీడియా కన్వీనర్ నిమ్మల రాజు, యువ నాయకులు గుండు సదానందం, గోరుకొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, జిల్లా యూత్ నాయకులు సుదనబోయిన విష్ణు యాదవ్, నిజాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం కిరణ్, గండ్ర యువసేన అధ్యక్షుడు సుదనబోయిన సుమన్, మాజీ సర్పంచులు బండి కిరణ్ గౌడ్, కవిత సదానందం గౌడ్, అమ్ముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మాయమాటలు నమ్మొద్దు

**గత పాలకులు ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదు**

**వరంగల్ ప్రజలు చైతన్య వంతులు**

**తూర్పు బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇంటింటికి బీజేపీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని బీజేపీ తూర్పునియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు వ్యక్తం చేశారు. 32వ డివిజన్ కరీమాబాద్ లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం తెలంగాణకు చేసిన సహాయాని వివరించి, కేసీఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో ఏ గడపకు వెళ్లినా ప్రజల నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందని తెలిపారన్నారు. ఎంత మంది ఎమ్మెల్యేలు మారినా మా జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇప్పుడున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందేమి లేదని విమర్శించారు. ఎంత సేపు అధికారం కోసం, అధికారంలోకి వచ్చాక ఆధిపత్యం, పెత్తనం కోసం పోట్లాడుకున్నారే తప్ప అభివృద్ధిపై ఎంతమాత్రం దృష్టి పెట్టలేదన్నారు. ఎమ్మెల్యే అంటె రాజులా ప్రవర్తించారే తప్ప ఒక సేవకుడిగా ఎన్నడూ ప్రవర్తించలేదన్నారు. అలా ఉండుంటే ప్రజలు మళ్లీ మీకే అధికారం ఇచ్చేవారన్నారు. గత పాలకులు ఏ సమస్యకూ పరిష్కారం చూపలేదన్నారు. వారి పార్టీలలో అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్యం కోసం కొట్లాటలు తప్పిస్తే ప్రజల సమస్యలను పట్టించుకోవడమే మర్చిపోయారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడగటానికి ఏ ముఖం పెట్టుకొని వస్తారని విమర్శించారు. వరంగల్ ప్రజలు చైతన్య వంతులని ఇక మీదట మీ మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గత 15 సంవత్సరాలుగా ఏ అధికారం లేకపోయినా కూడా నియోజకవర్గంలో ప్రజలతో కలిసి ఉంటున్నానని, ఎప్పటి కప్పుడు వారి సమస్యలను తెలుసుకుంటూ, వారి కష్టాలలో ఉన్నప్పుడు వారికి అండగా ఉంటున్నానని తెలిపారు. తనకు అధికారమే ముఖ్యం కాదని.. ప్రజలు గత రెండు దశబ్దాలుగా ఇన్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్నాగానీ ఇంత మంది ఎమ్మెల్యేలు మారుతున్నా గానీ నియోజకవర్గం అప్పుడు ఎలా ఉందో ఇప్పుడూ అలానే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతోందని, మన రాష్ట్రంలో మాత్రం కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. కేంద్రంలో మరో సారి బీజేపీ ప్రభుత్వం వస్తుందని, అదే విధంగా రాష్ట్రంలో కూడా వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com